ప్రతిరోజూ వ్యాయామం చేయాలి



ఫిట్ ఇండియా వారోత్సవాల ర్యాలీలో విద్యార్థులు

బోడుప్పల్: విద్యార్థులు ప్రతిరోజూ వ్యాయామం చేయాలని అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ కౌశిక్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన ఫిట్ ఇండియా వారోత్సవాల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. 1వ నుంచి 10వ తరగతి విద్యార్థులు డంబుల్స్, మార్క్‌డ్రిల్, మారథాన్ వంటి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నట్లు వెల్లడించారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచి చదువుతోపాటు ఆరోగ్యవంతంగా ఉండేందుకు వ్యాయామం, యోగా, వాకింగ్ చేయాలని సూచించారు.

త్రివేణి కిడ్స్‌లో ఘనంగా స్పోర్ట్స్ మీట్



అల్వాల్: అల్వాల్ త్రివేణి కిడ్స్ పాఠశాలలో శనివారం స్పోర్ట్స్ మీట్‌ను ఘనంగా నిర్వహించారు. పిల్లలకు చదువుతో పాటు మానసిక ఉల్లాసం చాలా ముఖ్యమని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఆటల పోటీలు నిర్వహించి పిల్లల్లో ఉత్సాహం నింపారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు కూడా చాలా ఆనందంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల సీఎంఓ సుబ్బారావు, వెంకట్రావు, ప్రిన్సిపాల్ శ్రీసుధ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర సెన్సార్ బోర్డు మెంబర్‌గా జగదీష్



రామంతాపూర్: నెహ్రూనగర్‌కు చెందిన బీజేపీ సీనియర్ నేత ముత్తినేని జగదీష్ కేంద్ర సెన్సార్ బోర్డు మెంబర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ జగదీష్‌ను అభినందించి సత్కరించారు. సంస్కృతి, సంప్రదాయాలకు భంగం కలిగించే సినిమాలను సెన్సార్ బోర్డు మెంబర్‌గా అడ్డుకుంటానని ఆయన తెలిపారు.

డ్రైనేజీ పనుల్లో నాణ్యత పాటించాలి



అశోక్‌నగర్‌లో డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: మల్లాపూర్ అశోక్‌నగర్ కాలనీలో జరుగుతున్న డ్రైనేజీ పనుల్లో నాణ్యత పాటించాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం అశోక్‌నగర్ కాలనీలో జరుగుతున్న డ్రైనేజీ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జలమండలి డీజీఎం సతీష్, మేనేజర్ సందీప్, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి



భూమి పూజలో సంజీవ్‌రెడ్డి

బోడుప్పల్: దేవాలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని బీఆర్ఎస్ బోడుప్పల్ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి అన్నారు. గౌతమినగర్ కాలనీలోని శ్రీకనకదుర్గ మాత దేవాలయం పునర్నిర్మాణం సందర్భంగా భూమి పూజకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు ప్రశాంత నిలయాలుగా ఉండాలని, సమాజంలో ప్రతిఒక్కరూ దైవ చింతన కలిగి జీవించాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, ఆలయ కమిటీ అధ్యక్షులు పీజీ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి దుర్గయ్య, సలహాదారులు గఫార్, కాలనీవాసులు సారయ్య, ముత్యాలు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు



క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 3వ డివిజన్ కార్పొరేటర్ శారధా ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ రకాల క్రీడా పోటీలను శనివారం మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. పోటీలు ఈ నెల 23 నుంచి 26 వరకు నిర్వహిస్తున్నట్లు, ఈ పోటీలను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు బైటింటి ఈశ్వర్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, 3వ డివిజన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ముంపు నివారణకు చర్యలు



బాక్స్ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్

గౌతంనగర్: డివిజన్‌లో దశాబ్ద కాలంగా ముంపు సమస్య నివారణకు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. కార్పొరేటర్ అభ్యర్థన మేరకు మల్లికార్జునగర్, మల్కాజిగిరి రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే శాఖవారు రూ.2 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బ్యాక్స్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆమె శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతంనగర్ డివిజన్‌లో దశాబ్ద కాలంగా వరద, డ్రైనేజీ నీటి ప్రవాహానికి రైల్వే ట్రాక్ కింది నుంచి సరైన మార్గం లేకపోవడంతో గతంలో రైల్వే శాఖ అధికారులను సంప్రదించామని తెలిపారు. దీంతో రూ.2 కోట్లతో రైల్వే ట్రాక్ కింది నుంచి అండర్ గ్రౌండ్ బాక్స్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయన్నారు.

వైకుంఠ ద్వార దర్శనం..
మహాభాగ్యం



చిలుకానగర్ బీరప్పగడ్డలోని తేనే లక్ష్మీ నర్సింహస్వామిని దర్శించుకున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్



కుషాయిగూడలో కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం: వైకుంఠ ఏకాదశి సందర్భంగా చర్లపల్లి, మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌లలో శనివారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కుషాయిగూడలోని శ్రీపద్మావతి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్తర ద్వారం మార్గంలో భక్తులకు దర్శనం కల్పించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. అలాగే చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, హెచ్‌బీకాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్, కాంగ్రెస్ ఉప్పల్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు.

నాచారం హెచ్ఎంటీనగర్‌లో..

మల్లాపూర్: నాచారం హెచ్ఎంటీనగర్ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉత్తర ద్వారం నుంచి వేంకటేశ్వర స్వామి వారిని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ దర్శించుకున్నారు.



ఉప్పల్ బీరప్పగడ్డలో తేనే లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో..



తిరుమల వెంకటేశ్వర స్వామి సేవలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి దంపతులు



హెచ్‌బీకాలనీలో కార్పొరేటర్ ప్రభుదాస్



కుషాయిగూడలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి





అల్వాల్‌లో బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి



ఉప్పల్ శ్రీ కరిగిరి వేంకటేశ్వర స్వామి



మిర్జాల్‌గూడలో కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ దంపతులు



మౌలాలిలోని వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సన్మానం

ఉప్పల్: తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఉప్పల్ బీరప్పగడ్డలో బీరప్ప ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు గొంగడి, గొర్రె పిల్లను బహూకరించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ కురుమలకు ఏ ఇబ్బంది వచ్చిన ఆదుకుంటానన్నారు. ఈ సందర్భంగా పాశం యాదగిరి, నర్రి యాదయ్య, ఎంసెట్ కన్వీనర్ రాములు, ఏసీపీ కురుమ రమేష్‌ను సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గొరిగే రమేష్, కార్యదర్శి గొరిగే మల్లేష్, రేవు కృష్ణయ్య, చౌదరిపల్లి పర్వతాలు, చిందం వెంకటేష్, ఏజీపీ మల్లేష్, గొరిగే కృష్ణ, కొండ్రు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



న్యూటన్ గ్రామర్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు



ఇందిరానగర్ కాలనీలోని న్యూటన్ గ్రామర్ పాఠశాలలో..

బోడుప్పల్: ఇందిరానగర్ కాలనీలోని న్యూటన్ గ్రామర్ పాఠశాలలో శనివారం క్రిస్మస్ వేడుకలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ కె.రాంచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు క్రీస్తు జననం, క్రిస్మస్ ప్రాధాన్యతను వివరించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా క్రీస్తు జననం గురించి నాటిక రూపంలో ప్రదర్శించారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యర్రమిల్లి కృష్ణ, ఇన్‌చార్జులు జయశ్రీ, మిస్సరాణి, లూసీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి భాష్యం పాఠశాలలో..

అల్వాల్/గౌతంనగర్: మల్కాజిగిరి భాష్యం పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి మార్కండేయులు, ప్రిన్సిపాల్ కోమలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హెలెన్ కెల్లర్స్‌లో..

నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణపురంలోని హెలెన్ కెల్లర్స్ బధిరుల పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. పాఠశాల వ్యవస్థాపకులు పఠాన్ ఉమర్‌ఖాన్, పాస్టర్ విజయరాజు బృందం హాజరయ్యారు.



మల్కాజిగిరి భాష్యం పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు



నేరేడ్‌మెట్ ఆర్‌కేపురం హెలెన్ కెల్లర్ బధిరుల పాఠశాలలో ఉమర్‌ఖాన్

జిల్లా కోర్టులో ప్రీ లోక్ అదాలత్



జిల్లా కోర్టు ఆవరణలో ప్రీ లోక్ అదాలత్

- 2,351 కేసులు పరిష్కారం

కుషాయిగూడ: జాతీయ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టు ఆవరణలో ప్రీ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. 2,351 కేసులకు పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.మధుసూదన్‌రావు మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం జరుగుతుందన్నారు. ఈ నెల 30న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ నేపథ్యంలో ఈ ప్రీ లోక్ అదాలత్ నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి జె.విక్రమ్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఇన్‌చార్జి మహేష్‌నాథ్, న్యాయమూర్తులు అరుణ్ తేజ్, దేవి మానస, చిరాగ్ మెహతా, లక్ష్మీకళ, డీసీపీ జానకి, అడిషన్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ రవీందర్ పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన కాంగ్రెస్ నేతలు



ఉప్పల్: ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నేత మందుముల పరమేశ్వర్‌రెడ్డి మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ నేతలతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. మల్కాజిగిరి పార్లమెంట్ నేతలు మధుయాష్కిగౌడ్, మలిపెద్ది సుధీర్ రెడ్డి కలిసి పూలబొకే అందజేశారు. నియోజకవర్గాల వారీగా సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

కాప్రా: ప్రేమ కంటి చికిత్స కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ఏఎస్‌రావునగర్‌లో ఉచిత కంటి చికిత్స శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ డీఎస్.మిట్టా తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా అర్హులైన పేదలకు, తెల్లరేషన్ కార్డు కలిగిన వారికి ఉచిత కంటి ఆపరేషన్ల కోసం కంటి చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఉచితంగా కంటి పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవాలనుకునే వారు ఏఎస్‌రావునగర్‌లోని క్రోమా షాపింగ్ మాల్ వెనుక ఉన్న ప్రేమ కంటి ఆస్పత్రిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఫోన్: 040–27127919, 99669 92368.

సిలిండర్ పేలి ఒకరికి గాయాలు

ఉప్పల్: క్రిస్మస్ సందర్భంగా పిండి వంటలు చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై ఒకరికి గాయాలైన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిలుకానగర్ న్యూరాంనగర్‌లో సైదాచారి కుటుంబ సభ్యులు శనివారం ఇంట్లో క్రిస్మస్ సందర్భంగా పిండి వంటలు చేస్తుండగా గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. దీంతో అక్కడే ఉన్న వ్యక్తికి స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. ఫైర్ ఇంజిన్ అధికారులు వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. డోమెస్టిక్ సిలిండర్‌కు పెద్ద స్టవ్ ఉపయోగించడం వల్లే గ్యాస్ లీకై ప్రమాదం జరిగినట్లు ఫైర్ అధికారులు తెలిపారు.

మేడిపల్లిలో క్రిస్మస్ కానుకల పంపిణీ



మేడిపల్లిలో కిస్మస్ కానుకలు పంపిణీ చేస్తున్న మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి

మేడిపల్లి: క్రిస్మస్‌ను పురస్కరించుకొని ప్రభుత్వం అంజేస్తున్న క్రిస్మస్ కానుకలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని క్రైస్తవ సంఘాల పాస్టర్లకు శనివారం మేయర్ అందజేశారు. కార్పొరేటర్లు మద్ది యుగేందర్‌రెడ్డి, ఏంపల్లి అనంతరెడ్డి, దొంతిరి హరిశంకర్‌రెడ్డి, నాయకులు బండారి రవీందర్, జావీద్‌ఖాన్, బొడిగె కృష్ణ, మేడిపల్లి పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఉపాధికి ప్రాధాన్యం

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సోమశేఖర్‌గౌడ్

రామంతాపూర్: రైస్ సంస్థ ఆధ్వర్యంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సౌజన్యంతో నెలలుగా 30 మంది మహిళలకు నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ శనివారం ముగిసింది. బీజేపీ రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి వేములకొండ సోమశేఖర్‌గౌడ్ హాజరై మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలోని మహిళలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మహిళా స్వయం ఉపాధికి ప్రాధాన్యం ఇస్తూ పలు పథకాలు అమలు చేస్తున్నారన్నారు. సంస్థ నిర్వాహకులు అమరేందర్‌గౌడ్ మాట్లాడుతూ రైస్ సంస్థ ద్వారా 2009 నుంచి గ్రామీణ, పట్టణంలోని మురికివాడల్లోని పేద మహిళలకు కుట్టు, ఫ్యాషన్ డిజైనింగ్‌లో ఉచితంగా శిక్షణ ఇచ్చి మిషన్లను కూడా అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నరేష్‌రెడ్డి, శ్రీవాణి పాల్గొన్నారు.



కుట్టు మిషన్లు అందజేస్తూ..

విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తాం

ఘట్‌కేసర్: గ్రామంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా పరిష్కరిస్తామని ఘట్‌కేసర్ సబ్‌స్టేషన్ ఏఈ సతీశ్‌కుమార్ అన్నారు. అవుషాపూర్‌లో స్థానికుల ఫిర్యాదు సర్పంచ్ కావేరిమశ్చేందర్‌రెడ్డితో కలిసి శనివారం పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్ బిగించిలో ఓల్టేజ్ సమస్య తలెత్తకుండా చేస్తామని ఏఈ హామీ ఇచ్చారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



యూత్ పార్లమెంట్‌లో అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు



జ్ఞాపికలు అందుకుంటున్న లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

బోడుప్పల్: విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన 'యూత్ పార్లమెంట్' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశ పరిపాలన విధానం గురించి, వివిధ శాఖల పనితీరు, సమస్యల పట్ల అవగాహన పెంపొందిస్తామని అన్నారు. పాఠశాల డైరెక్టర్ కౌశిక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నళిని జయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆటల పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

బోడుప్పల్ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఆటల పోటీల్లో సత్తాచాటినట్లు ఆ పాఠశాల చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆయన అభినందించారు. బోడుప్పల్ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ తరపున 51 మంది విద్యార్థులు పాల్గొనగా గెలుపొందిన విద్యార్థినులు బహుమతులు అందుకున్నట్లు వెల్లడించారు.

ఘనంగా స్వయంపరిపాలనా దినోత్సవం

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్ పాల్గొన్నారు.



మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి